## పరిచయం

కంప్లయన్స్ అడ్వైజర్/ ఓంబడ్స్‌మన్ (సిఎఓ) వ్యవస్థ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సి), మల్టిలేటరల్ ఇన్వెస్ట్‌మెంట్ గ్యారంటీ ఏజెన్సీ (ఎంఐజిఏ - మిగా) లకు సంబంధించిన స్వతంత్ర ప్రతిపత్తికల ఫిర్యాదుల పరిష్కార విభాగం. సిఎఓ నేరుగా ప్రపంచ బ్యాంకు బృందానికి నివేదికలను అందిస్తారు. ఐఎఫ్‌సి, మిగా పథకాల వల్ల బాధితులైన వారి ఫిర్యాదులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా, నిర్మాణాత్మకంగా పరిష్కరించటంలో సహకరించి, ఆయా పథకాల సామాజిక, పర్యావరణఫలితాలను మరింతగా సాధింపచేయటం సిఎఓ బాధ్యత.

ప్రస్తుత ఫిర్యాదులకు సంబంధించి ఈ కేసు పేరు " ఇండియా/ మహీంద్ర ఫార్మ్ సర్వీసెస్ -01, -02, -03, -04/ కాన్ఫిడెన్షియల్".

ఈ ప్రాథమిక అంచానా నివేదిక లక్ష్యం ఫిర్యాదీల నుంచి సిఎఓ/ఓంబడ్స్‌మన్ సేకరించిన అభిప్రాయాలను, ఫిర్యాదు అంశాలను, వాటి పరిష్కారానికి కల అవకాశాలను నివేదించటం. సిఎఓ ఈ నివేదికను బహిర్గతం చేయటం లేదు. ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రక్రియలో ఇరుపక్షాలూ ఏ విధంగా, ఎలా ముందుకు సాగాలో నిర్ణయించుకునేందుకు ఇరుపక్షాల పరిశీలనకూ మాత్రమే ఈ నివేదిక ఉద్దేశింపబడింది.

ఇరుపక్షాలూ దీనిలోని అంశాలను గురించి చర్చించటానికి సిద్ధపడినప్పుడు లేదా చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు, లేదా చర్చలను నిలిపివేయాలని భావించినప్పుడు, సిఎఓ/ఓంబడ్స్‌మన్ అంచనా కాలవ్యవధి ముగియగానే తుది నివేదికను సమర్పించటం జరుగుతుంది. చివర పేర్కొన్న సందర్భంలో సిఎఓ/ ఓంబడ్స్‌మన్ తన జోక్యాన్ని ముగించి దానిని సిఎఓ కంప్లయన్స్ అడ్వైజర్‌కు బదిలీ చేయటం జరుగుతుంది.

## ఫిర్యాదులు

భారతదేశంలోని ముంబయిలోవున్న మహీంద్ర శుభ్‌లాభ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎంఎస్‌ఎస్‌ఎల్)కు సంబంధించి 2006 అక్టోబరు23, 26 తేదీలలో, 2007 ఫిబ్రవరి6, మార్చి 4 తేదీలలో సిఎఓ/ ఓంబడ్స్‌మన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ ఆరోపణలలో ఎంఎస్‌ఎస్‌ఎల్ వ్యాపార విధానాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు వున్నాయి. ఈ విధానాల వల్ల ఎంఎస్‌ఎస్‌ఎల్ వ్యాపార అనుబంధ సంస్థలకు, ఈ వ్యాపారం ద్వారా లాభపడవలసిన వందలాదిమంది రైతులకు ఆదాయం, జీవనోపాధులలో నష్టం వాటిల్లిందని ఫిర్యాదులలో పేర్కొన్నారు. అంతేకాక ఎంఎస్‌ఎస్‌ఎల్ సంబంధిత ప్రభుత్వాలు, ఐఎఫ్‌సి ప్రమాణాలకు అనుగుణంగా లేని క్రిమి సంహారకాలను అనుబంధ సంస్థలకు విక్రయించిందని కూడా ఫిర్యాదు చేశారు.

దానికితోడు, పెట్టుబడి పెట్టినవారికి, అనుబంధ వ్యాపార సంస్థలకు ఎంఎస్‌ఎస్‌ఎల్ మొదటలో ప్రదర్శించిన వ్యాపార విధానం ఇప్పుడు అమలులో లేదని కూడా ఫిర్యాదులలో పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక సహాయాన్ని పొందుతున్న ఈ పథకంలో భాగస్వాములైన అనుబంధ వ్యాపార సంస్థలకు, రైతులకు ముందుగా తెలియచేయకుండా, వారిని సంప్రదించకుండా ఈ సంస్థ వ్యవసాయ రసాయన, విత్తన డీలర్‌షిప్‌ను ప్రారంభించిందని కూడా ఫిర్యాదు వచ్చింది.

ఫిర్యాదీలలో ప్రతి ఒక్కరూ గతంలో ఎంఎస్‌ఎస్‌ఎల్‌కు అనుబంధ వ్యాపార సంస్థ పెట్టినవారే. వారిలో ప్రతి ఒక్కరూ తమ పేరును బయట పెట్టవద్దనే కోరారు. తమ ఫిర్యాదులకు ప్రతిక్రియగా ఎంఎస్‌ఎస్‌ఎల్ తమపై ఎలాటి ప్రతీకారానికి లేదా వ్యతిరేక పరిణామాలకూ పాల్పడననే అంగీకారాన్ని తెలియచేస్తే తమ పేర్లను బయటపెట్టటానికి వారు అంగీకరించారు.

## మహీంద్ర ఫార్మ్ సర్వీసెస్ ప్రాజెక్ట్

ఈ ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టినది మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్. దీనికి ఎంఎస్‌ఎస్‌ఎల్‌లో 100% వాటా వుంది. నాలుగేళ్ల కాల వ్యవధిలో 180 వ్యవసాయ సేవా కేంద్రాలను అభివృద్ధి చేయటానికిగాను ఐఎఫ్‌సిలోని మహీంద్ర ఫార్మ్ సర్వీసెస్ ప్రాజెక్ట్ (న1 1230) 2.2 మియన్ల అమెరికన్ డాలర్ల ఈక్విటీ పెట్టుబడిని ఎంఎస్‌ఎస్‌ఎల్‌కు అందించింది. ఈ సేవాకేంద్రాలు రైతులకు (1) విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారకాలు మొదలైన సాగు మూలకాల సరఫరా, (2) అద్దెపై పరికరాలు, (3) వ్యవసాయ మెలుకువలు మరియు మార్కెట్ సమాచారం, (4) కాంట్రాక్టుపై పొలాలలో మూలకాలను అందించటం మరియు సలహా సేవలు, (5) వాణిజ్య బ్యాంకుల నుండి పంట రుణాలు అన్నిటినీ అందించే సమగ్ర కేంద్రాలుగా తీర్చిదిద్దాలి. 2002 సెప్టెంబరు 12 తేదీన ఐఎఫ్‌సి ఈ పెట్టుబడికి అంగీకరించింది. ఎంఎస్‌ఎసంఎల్‌కు, ఐఎఫ్‌సికి మధ్య 2003 మార్చి 27 తేదీన ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఐఎఫ్‌సి రూపొందించిన 2002 పర్యావరణసమీక్షా సారాంశం ప్రకారం ఈ ప్రాజెక్ట్ వ్యాపార విధానం " వ్యవసాయ దిగుబడులను పెంచటం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించటం, పురుగుల నియంత్రణకు రసాయనాలపై ఆధారపడటాన్ని తగ్గించటం ద్వారా వ్యవసాయంలో లాభాలను, సుస్థిరతను మెరుగుపరచటానికి ఉద్దేశించినది.... అంతేకాక, సమగ్ర క్రిమి యాజమాన్యం, రసాయనాలు లేని విధానాలు, రసాయనిక ఉత్పత్తులను గురించి పూర్తిగా తెలుసుకున్న నిర్వహించటం ద్వారా రైతుల ఆరోగ్యానికి, సంక్షేమానికి, దానితోపాటుగా పర్యావరణానికి ప్రయోజనం కలిగించాలి".

సిఎఓ/ ఓంబడ్స్‌మన్ అంచనా

1. హేతువు

ఫిర్యాదీలు లేవనెత్తిన అంశాలు, బాధలను వివరించి, భాగస్వాముల దృక్పథాలు, ప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, ఇరుపక్షాలూ ఈ అంశాలను ఎలా పరిష్కరించుకోగలవో ఆ దిశగా సహకరించటం సిఎఓ/ ఓంబడ్స్‌మన్ అంచనాల లక్ష్యం. ఫిర్యాదు ఆధారంగా తప్పిదాన్ని నిరూపించటానికి కానీ, తీర్పు ఇవ్వటానికి కానీ ఈ వ్యవస్థ సమాచారాన్ని సేకరించదు.

అందిన ప్రతి ఫిర్యాదును సిఎఓ అవి అందినప్పుడే పరిశీలించి, తదుపరి అంచనాకు అర్హమైనవిగా నిర్ణయించటం జరిగింది. సిఎఓ జోక్యం చేసుకోవటానికి ఫిర్యాదులు కింది ప్రమాణాలకు లోబడి వుండాలి --

ఱఆ పథకం లేదా ప్రాజెక్ట్ ఐఎఫ్‌సి/మిగా పాల్గొంటున్నది లేదా పరిశీనలో వున్నది అయివుండాలి.

ఱఫిర్యాదులో లేవనెత్తిన అంశాలు ఐఎఫ్‌సి/మిగా పెట్టుబడుల సామాజిక, పర్యావరణప్రభావాలకు సంబంధించినవై వుండాలి.

ఱఫిర్యాదులో పేర్కొన్న సామాజిక మరియు/లేదా పర్యావరణప్రభావాల వల్ల ఫిర్యాదీ బాధితుడై వుండాలి.

ఈ ప్రస్తుత కేసులో ఫిర్యాదులు పర్యావరణమరియు సామాజిక ప్రభావాలకు సంబంధించి సిఎఓ అర్హతా ప్రమాణాలకు అనుగుణంగా వున్నాయి.

1. ఎంఎస్ఎస్ఎల్‌కు సంబంధించిన పూర్వ అనుబంధ సంస్థల ఫిర్యాదులలో సంస్థ ద్వారా క్రిమి సంహారకాల వినియోగం పర్యావరణానికి ప్రమాదకరంగా వుందనే అంశం కూడా వుంది.

2. ఫిర్యాదీలు జీవనోపాధులు కోల్పోవటం గురించి లేవనెత్తిన అంశాలు పేదరిక ప్రమాదం పెరగటం, అసమానతలు, రైతుల మధ్య సంఘర్షణలు, ఫిర్యాదీల, రైతుల కుటుంబాల సంక్షేమానికి ప్రమాదం వంటి సామాజికపరమైన ఆందోళనకు దారి తీస్తున్నాయి.

2. విధానం

ఫిర్యాదులు అందిన తరువాత సిఎఓ/ఓంబడ్స్‌మన్ ఈ అంశాలను గురించి చర్చించటానికి, సిఎఓ పనితీరు విధానాలను, ఫిర్యాదులను పరిష్కరించే పద్ధతులను గురించి వివరించటానికి, భారతదేశంలో 2007 మార్చి అంచనా యాత్రకు ముందుగా సమావేశాలు ఏర్పాటు చేయటం గురించి ప్రతి ఫిర్యాదీతో టెలిఫోన్‌లో మాట్లాడారు. అలాగే ఫిర్యాదులు, సిఎఓ విధానాలను గురించి తెలియచేయటానికి, రానున్న సందర్శన సమయంలో ముంబయిలో సమావేశం ఏర్పాటు చేయటం గురించి ఎంఎస్ఎస్ఎల్‌కు చెందిన సిఇఓ, సిఎఫ్ఓలతో కూడా సిఎఓ ఫోనులో మాట్లాడారు.

అంచనా సందర్శనకు ముందుగా సిఎఓ బృందం ఐఎఫ్‌సి ప్రాజెక్ట్ బృందంతో, ఐఎఫ్‌సి బిజినెస్ రిస్క్ డైరెక్టర్‌తో కూడా సమావేశాలు జరిపింది. ఈ సమావేశాలలో సిఎఓ తనకు రహస్యంగా అందిన ఫిర్యాదులను గురించి వివరించి, ఫిర్యాదీలను వారి వారి సమాజాలలోనే కలుసుకోవాలనే అభిప్రాయాన్ని గురించి చర్చించారు.

మార్చిలో చేపట్టిన క్షేత్ర సందర్శనలో సిఎఓ/ ఓంబడ్స్‌మన్ ఫిర్యాదీలను అందరినీ విడివిడిగా కలుసుకుని వారి ఆందోళనను గురించి సవివరంగా చర్చించారు. వారిలో ప్రతి ఒక్కరూ ప్రారంభ పత్రాలు, ఎంఎస్ఎస్ఎల్‌తో తాము జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఆ సంస్థ ప్రారంభ సమయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలు, కాంట్రాక్టు ఒప్పందాలు, ప్రస్తుతం ఆ సంస్థ అందిస్తున్న ఉత్పత్తుల జాబితాలు. నిర్దుష్ట ఆరోపణలకు, వాటి పరిష్కారానికి తాము ఆ సంస్థతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలతోసహా నకళ్లను సిఎఓకు అందించారు.

ఫిర్యాదీలతో సమావేశాల అనంతరం సిఎఓ ముంబయిలో ఎంఎస్ఎస్ఎల్ ప్రతినిధులతో సమావేశ మయ్యారు. ఆ సమావేశంలో ఆ సంస్థ సిఇఓ, సిఎఫ్ఓ కూడా పాల్గొన్నారు. ఐఎఫ్‌సి -ఇండియా ప్రతినిధులు ఇద్దరు కూడా ఆ సమావేశానికి హాజరయ్యారు. రాతపూర్వకంగా అందిన ఫిర్యాదులలోని అంశాలు, అంచనా సంభాషణలో వెల్లడైన అంశాల సారాంశాన్ని సిఎఓ ఆ సమావేశంలో వివరించారు. ఎంఎస్ఎస్ఎల్, ఐఎఫ్‌సి ప్రతినిధులు ప్రశ్నలు వేశారు, వారి అభిప్రాయాలను వెల్లడించారు, ప్రస్తుత పరిస్థితిపై వారి దృక్పథాన్ని వివరించారు.

2007 ఏప్రిల్ 23 తేదీన సిఎఓ ఇరుపక్షాలకూ ఆయా అంశాలు, దృక్పథాలకు సంబంధించిన ముసాయిదా సారాంశాలను పంపి, వారి వారి అభిప్రాయాలను సిఎఓ సరిగ్గా ప్రతిబింబించారో, లేదో సమీక్షించి తెలుప వల సిందిగా కోరారు. ఈ ముసాయిదా సారాంశాలు సిఎఓ అంచనా సంభాషణలు, సమావేశాలు, తదుపరి చర్చల నోట్స్‌పై ఆధారపడి రూపొందించటం జరిగింది. ఫిర్యాదీలకు పంపిన సారాంశాలపై ప్రతిస్పందనలు కొద్దిపాటి మార్పులతో ఏప్రిల్ 24- మే 19 మధ్యకాలంలో సిఎఓకు తిరిగి అందాయి. ఎంఎస్ఎస్ఎల్ నుండి మరింత గుణాత్మకమైన మార్పులతో వారి ప్రతిస్పందన 2006 జూన్ 5 తేదీన సిఎఓకు అందింది.

3. ఫిర్యాదీలు లేవనెత్తిన కీలకాంశాలు

ఫిర్యాదీల ప్రకారం .....

1. భారతదేశం అంతటా స్థానిక సేవా కేంద్రాలలో సరసమైన ధరలకు అన్ని రకాల వ్యావసాయిక మూలకాలు అందుబాటులోకి తెస్తామని ఎంఎస్ఎస్ఎల్ తన అనుబంధ వ్యాపార సంస్థలకు, భాగస్వాములకు, పెట్టుబడి దారులకు హామీ ఇచ్చింది. అయితే ఈ హామీలు ఎన్నడూ నెరవేరలేదని, దాని ఫలితంగా వారు తమకున్న ఏకైక ఆదాయ మార్గాన్ని పోగొట్టుకుని, అప్పులపాలైపోయామని, తమ జీవితకాల పొదుపులను పోగొట్టుకున్నామని చెప్పారు. ఈ పథకంలో పాల్గొనటానికిగాను తాము నియమించిన రైతులు కూడా ఆదాయాన్ని

పోగొట్టుకుని అప్పులపాలైపోయారని వారు ఆరోపించారు.

2. అనుబంధ సంస్థలకు, రైతులకు ఎంఎస్ఎస్ఎల్ ఇచ్చిన హామీలు నేరవేర్చలేకపోవటానికి కారణం గిట్టుబాటుకాని వ్యాపార విధానాన్ని అనుసరించటమేనని, చివరకు అది విఫలమైందని వారు అన్నారు. ఆ సంస్థకు నష్టాలు రావటంతో సంస్థ భరించవలసిన నష్టాలలో చాలా భాగాన్ని ఆ సంస్థ ముందుగా సమాచారాన్ని అందించకుండా, ఆ నష్టాలను అనుబంధ వ్యాపార సంస్థలు ఏ విధంగా పంచుకోవాలనే వ్యూహం ఏమీ రూపొందించకుండానే తమకు బదలాయించిందని వారు ఆరోపించారు. అదనంగా తమపై పడిన ఈ భారం వల్ల తమ ఆర్థిక నష్టాలు పెరిగిపోయి, చివరకు తాము ఆర్థికంగా కుప్పకూలిపోయామని వారు వెల్లడించారు.

3. లాభదాయకమైన వ్యాపారంగా మార్చుకోవటానికి ఆ సంస్థ ఐఎఫ్‌సి, తదితర సంస్థలు ఆర్థిక సహాయాన్ని అందించిన సేవా కేంద్రాల నమూనాను వదలి, వ్యావసాయిక రసాయనాల రిటైల్ వ్యాపారంగా కొత్త నమూనాను అవలంబించిందని వారు తెలిపారు. ఆ సంస్థ ఐఎఫ్‌సి, సంస్థ రసాయన రహిత క్రిమి యాజమాన్యవిధానాలు, ప్రత్యామ్నాయ రసాయన క్రిమి నిర్వహణవిధానాల హామీకి విరుద్ధంగా ప్రస్తుతం అమ్ముతున్న కొన్ని క్రిమి సంహారకాలు పర్యావరణానికి ప్రమాదకరమైనవని, వాటిని భారత ప్రభుత్వం నిషేధించిందని అన్నారు.

4. ఐఎఫ్‌సి ఈ సంస్థ క్రిమి సంహారకాల వినియోగానికి సంబంధించి రూపొందించిన సామాజిక, పర్యావరణసర్దుబాటు కార్యాచరణప్రణాళిక (సిఎపి) ప్రకారం అనుబంధ వ్యాపార సంస్థలు వున్న ప్రదేశాలలో ఆయా కేంద్రాలలో స్థానిక భాషలలో భద్రతా సూచనలు అందించాలని, ఆ సంస్థ క్రిమి సంహారకాలకు సంబంధిం చిన భద్రత, నిర్వహణ, నిల్వ వంటి విషయాలలో రైతు బృందాలకు, విస్తరణఏజెంట్లకు, స్థానిక అప్లికేటర్లకు అవగాహన ప్రచారాలు, ప్రదర్శనలు, సదస్సులు, గ్రామస్థాయి ప్రదర్శనల ద్వారా శిక్షణఅందించాలని వుందని, అయితే ఇతర హామీలలాగే ఇది కూడా ఎన్నడూ జరగలేదని వారు ఆరోపించారు.

5.అప్పులపాలు కావటం, ఉపాధి కోల్పోవటం, జీవిత కాల పొదుపులను పోగొట్టుకోవటం మాత్రమే కాక గతంలో తమను గౌరవించి, తమపై ఆధారపడిన రైతులు, సంఘ సభ్యుల విశ్వాసాన్ని కూడా కోల్పోయామని వారు చెప్పారు. ఇలా తాము తమ గౌరవాన్ని కోల్పోవటానికి తాము కారణం కాదని, సంస్థ అనుసరించిన వ్యాపార విధానాలే దీనికి కారణమని వారు ఆరోపించారు. దీనివల్ల భవిష్యత్తులో లాభదాయకమైన స్థానిక వ్యాపారాలను పునర్నిర్మించుకునే అవకాశాలకు ఆటంకాలు ఏర్పడ్డాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

6. భారతదేశం అంతటా మహీంద్ర సంస్థకు వున్న గొప్ప పేరు ప్రతిష్ఠలు, ఎంఎస్ఎస్ఎల్ విధానానికి ప్రపంచబ్యాంకు మద్దతు వుండటం వల్ల, ఆ సంస్థ, ఐఎఫ్‌సి అనుబంధ వ్యాపార సంస్థలను నియమించుకునేటప్పుడు పంపిణీ చేసిన వ్యాపార నమూనా, లాభ-నష్టాల బాణీ సుస్థిరత పట్ల విశ్వాసాన్ని పొందామని వారు అన్నారు. అయితే అనుబంధ వ్యాపార సంస్థలు, రైతులు పొందిన నష్టాల పరిమాణం, ఆ సంస్థ ప్రాథమిక నమూనాను వదలి వేసి, వ్యావసాయిక రసాయనాల రిటైలర్‌గా మారిపోవటం వల్ల ప్రపంచ బ్యాంకు, మహీంద్ర అండ్ మహీంద్ర ప్రతిష్ఠ కూడా దెబ్బ తిన్నాయని వారు అన్నారు. అంతేకాక దీనివల్ల ఉపాధి కల్పన, రైతులు, పర్యావరణాల ఆరోగ్య, సంక్షేమాల హామీ కూడా విఫలమైందని వారు చెప్పారు.

7. అనుబంధ వ్యాపార సంస్థల ఒప్పందంలో వున్న పరిష్కారాల నిబంధన వివిధ అంశాల పరిష్కారానికి తగినది కాదని వారు చెప్పారు. ఆ నిబంధన ప్రకారం పరిష్కారాల కోసం ఆ సంస్థ వున్న ముంబయికి వెళ్లాలని, ఆ ప్రయాణఖర్చులు తమకు తలకుమించినవి కావటం వల్ల అది సాధ్యం కాదని వారు అన్నారు. పైగా పరిష్కర్త పెద్ద వ్యాపార సంస్థలపట్ల పక్షపాతంతో, సంస్థ ప్రయోజనాలు కాపాడటానికి పక్షపాతంతో వుంటారని వారు భావించారు.

4. ఫిర్యాదీలు లేవనెత్తిన ప్రత్యేక ఆరోపణలు

పైన పేర్కొన్న సాధారణఅంశాలు కాక ఫిర్యాదీలు అంచనా సంభాషణల సందర్భంగానూ, రాతపూర్వకం గానూ కూడా కొన్ని ప్రత్యేకమైన, ఖచ్చితమైన ఆరోపణలు చేశారు.

1. సంస్థ అనుబంధ వ్యాపార సంస్థల నియామకం, కాంట్రాక్టులపై సంతకాల సమయంలో 10ఏళ్లకుగాను చూపించిన లాభ-నష్టాల సరళి సరైన లెక్కల ఆధారంగా లేదని, వారు తప్పుడు సమాచారాన్ని అందించారని వారు చెప్పారు. మొదటి సంవత్సరంలో నష్టం రూ.2.75 లక్షలుగా వారు చూపించినప్పటికీ మొదటి రెండు సంవత్సరాలలో వారు చెప్పిన దానికి తొమ్మిది రెట్లు నష్టం వచ్చిందని ఎ ా ం ు ఆరోపించారు. సంస్థ చూపించిన లాభ-నష్టాల సరళి సరిగా లేకపోవటానికి అనేక కారణాలు వున్నాయని వారు అన్నారు. ఆ కారణాలు ----

అ) నియామకాల సమయంలో సంస్థ వ్యావసాయిక మూలకాల జాతీయ, అంతర్జాతీయ ఉత్పత్తిదారులతో తమకు సంబంధాలు వున్నాయని, అందువల్ల ఆ మూలకాలను సరసమైన ధరలకు కొనుగోలు చేసి, సరఫరా చేయగలమని చెప్పింది. అయితే అలాటి సంబంధాలు ఏవీ సంస్థకు లేవని, రిటైల్ ధరలు ఎన్నడూ స్థానిక మార్కెట్లలో పోటీపడేవిగా లేవని చెప్పారు.

ఆ) సంస్థ సరఫరా చేసే పరిమాణాలు తరుచుగా అనుబంధ సంస్థలు కోరిన దానికన్నా, అవసరానికిమించి అత్యధికంగా వచ్చేవని, ఆ అదనపు సరుకును తాము విక్రయించలేకపోయామని, అయినా సంస్థకు ధరలు కట్టి చెల్లించవలసి వచ్చిందని చెప్పారు .దానికితోడుగా ఎసిఎస్ నమూనాకు సంబంధం లేని, మార్కెట్ డిమాండ్ లేని పశువుల దాణా, నీటి పంపులు, కేబుల్స్, జనరేటర్లు వంటివి కూడా సంస్థ సరఫరా చేసి వసూలు చేసిందని ఆరోపించారు.

ఇ) ప్రాజెక్టు అందించే సాంకేతిక సహకార కార్యక్రమం వాస్తవాలకు దూరంగా వుందని చెప్పారు. సంస్థ సాంకేతిక సిబ్బంది

అనుకున్న సమయానికి ఎన్నడూ రాలేదని, ఆ సిబ్బందికి స్థానిక భాష రాదని, స్థానిక పంటలపై అవగాహన లేదని, క్షేత్రస్థాయి సంప్రదింపులకు నిరాకరించారని ఆరోపించారు. అంతేకాక రైతులను గ్రామ కార్యాలయానికి రమ్మన్నారని చెప్పారు. ఈ పరిస్థితులు ఇలా వున్నప్పటికీ అనుబంధ సంస్థలను ఈ సేవలకు పూర్తి ఖర్చును చెల్లించమన్నారని కూడా ఆరోపించారు.

ఈ) కొత్త పంట పథకాలు, కొనుగోళ్లు, కొన్ని వ్యావసాయిక మూలకాల సరఫరా వంటి హామీలు ఇచ్చి, తరుచుగా ఉల్లంఘించారని చెప్పారు. రైతులకు కీలక సమయాలలో సంస్థ ఈ హామీలనుండి తప్పుకోవటం వల్ల రైతులకు, అనుబంధ సంస్థలకు ఊహించని నష్టం కలిగిందని చెప్పారు.

ఉ) నాట్లు, పెంపకం సీజన్ల వంటి కీలక సమయాలలో రైతులకు హామీని నెరవేర్చటానికి కొన్ని సందర్భాలలో ఎంఎస్ఎస్‌కు తెలిసి, ఆ సంస్థ మద్దతుతోనే ఇతర సరఫరాదారులనుంచి అనుబంధ సంస్థలు అవసరమైన మూలకాలను కొనుగోలు చేయవలసి వచ్చింది.

ఊ) పంట రుణాలు, సంక్షేమ ఏర్పాట్లు సరిగా లేకపోవటం వల్ల అనుబంధ సంస్థలు రుణాలు చెల్లించలేని వారి రుణాలను రద్దు చేయవలసి వచ్చింది. రైతుల రుణదరఖాస్తుల పరిశీలన క్రియ చాలాకాలం పట్టటం వల్ల మూలకాల సరఫరాలో ఆలస్యం జరిగి పంట దిగుబడి తగ్గటమే కాక ఇతర నష్టాలు కూడా వాటిల్లాయి.

2. సేవాకేంద్ర వ్యాపార నమూనాను రద్దు చేస్తున్నట్లుగానీ, వ్యాపార సరళిలో మార్పులు అనుబంధ సంస్థలపైన, రైతులపైన ఎలాటి ప్రభావాన్ని చూపిస్తాయనే విషయాన్ని కానీ సంస్థ ఏ విధంగానూ ఫిర్యాదీలకు ముందుగా తెలియచేయలేదు. అనుబంధ సంస్థలు తమ సందేహాలను లేవనెత్తినప్పుడు తమ ఫిర్యాదులను పట్టించుకోలేదని వారు చెప్పారు. ఈ విషయంలో పట్టుబట్టినవారిని బెదిరించటం లేదా పక్కకు తొలగించటం జరిగిందని వారు ఆరోపించారు. సంస్థ 2003లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన అనుబంధ సంస్థలవారు ఆ సంస్థ అధికారులు సంస్థను గురించికానీ, దాని వ్యాపార స్థితిగతులను గురించి కానీ వ్యతిరేకంగా మాట్లాడవద్దని బహిరంగంగానే కోరారని వారు వెల్లడించారు.

3. ఆ సంస్థ అద్దెకు ఇచ్చిన లేదా అమ్మిన ట్రాక్టర్లు, తదితర యంత్రసామగ్రి తరుచుగా సరిగా పని చేసేది కాదని, వాటిని మరమ్మతులు చేయాలని లేదా వాది ధరను తిరిగి చెల్లించాలని సంస్థకు చేసిన విజ్ఞప్తులను పట్టించుకోలేదని లేదా పూర్తిగా పాటించలేదని వారు ఆరోపించారు.

4. ఐఎఫ్‌సి కర్మాచరణప్రణాళికకు అనుగుణంగా ఎఎస్‌సిల కోసం రూపొందించిన క్రిమి సంహారక యాజమాన్య మాన్యువల్ చాలామంది అనుబంధ సంస్థలవారు కేంద్రాలను నడపటం నిలిపి వేసిన తరువాత లేదా ఎంఎస్ఎస్ఎల్‌తో తమ అనుబంధాన్ని తెంచివేసుకున్న తరువాత తయారుచేసి పంపిణీ చేశారు.

5. బకాయిలు చెల్లించినప్పటికీ, అనేకసార్లు ఎంఎస్ఎస్ఎల్‌కు, బ్యాంకులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఖాళీ/ పోస్ట్ డేటెడ్ చెక్కులు, కాంట్రాక్టులు, డిమాండ్ ప్రామిసరీ నోట్లు, ఒప్పందం బాండ్లు వంటి కీలక పత్రాలన తిరిగి ఇవ్వలేదని దీనివల్ల అనుబంధ సంస్థలకు, రైతులకు మధ్య అవిశ్వాసం నెలకొనటమే కాక కొన్ని సందర్భాలలో ఘర్షణలకు కుశిడా దారి తీసిందని వారు చెప్పారు.

6. ఎంఎస్ఎస్ఎల్ సేవా కేంద్రాల నమూనాను రద్దు చేసి అనేక సంవత్సరాల తరువాత, తదుపరి వ్యావసాయిక రసాయన డీలర్‌షిప్ నమూనాకు మళ్లిన తరువాత కూడా ఆ సంస్థ ప్రధాన పెట్టుబడిదారు అయిన ఐఎఫ్‌సి వెబ్‌సైట్‌లో ఈ మారిన కొత్త వ్యాపారవిధానం గురించి ఏమీ కనపడటం లేదని వారు చెప్పారు. ఇలా ఈ కొత్త వ్యాపార విధానం వివరాలు లేకపోవటానికి ప్రధాన పెట్టుబడిదారునికి ఎంఎస్ఎస్ఎల్ కొత్త వ్యాపార నమూనా గురించి తెలియకపోవటమో లేక ఈ కొత్త వ్యాపారం గురించి బహిరంగంగా తెలియనీయకూడదనే ఆలోచనో కారణమని ఫిర్యాదీలు నమ్ముతున్నారు.

7. అనేకమంది ఇతర మాజీ అనుబంధ సంస్థలవారు కూడా సిఎఓ ద్వారా ఫిర్యాదు చేయటానికి ఆలోచించారు కానీ, ఫిర్యాదీల అభిప్రాయం ప్రకారం, వారు సంస్థ ప్రతీకారానికి పాల్పడుతుందనే భయంతో ఆగిపోయారు. కొందరు ఫిర్యాదీలు వ్యక్తిగతంగా కలవకపోయినా 2003లో సంస్థ నిర్వహించిన సమావేశంలో తయారైన మాజీ అనుబంధ సంస్థల జాబితా ద్వారా సమాచారాన్ని అందించుకుంటున్నారు.

( ఫిర్యాదీలు సిఎఓకు ఈ జాబితాను అందచేశారు. దానిలో తమలాగే బాధితులైన మాజీ అనుబంధ సంస్థలవారిని సూచించారు. సిఎఓ ఈ జాబితాలోని వారు ఎవ్వరినీ కలవలేదు. ఈ జాబితాలోని ఒక రైతు మాత్రం సిఎఓకు ఇ-మెయిల్ ద్వారా రహస్య సందేశాన్ని పంపుతూ ప్రస్తుత ఫిర్యాదులకు మద్దతుగా వున్న పత్రాలను అందచేస్తానని తెలిపారు. సిఎఓ ఆ వ్యక్తిని కలవలేదు. ఫిర్యాదీలు, సంస్థ అంచనాల ప్రకారం ఎఎస్‌సి నమూనా నడిచినంతకాలం 55 అనుబంధ సంస్థలను నెలకొల్పటం జరిగింది. వీటిలో చాలావరకూ ప్రాథమికంగా ఇప్పటికీ నడుస్తున్నాయి. వాటిలో ఎక్కువ దక్షిణభారతదేశంలో వున్నాయి.)

8. ఆదాయాలలో నష్టం, రైతులకు కలిగిన అనుబంధ నష్టాలతోపాటుగా ఈ అంశాలను పరిష్కరించుకోవటానికి అనుబంధ సంస్థలవారు వ్యయం చేసిన కాలం, శక్తి వల్ల వారి సామాజిక, కుటుంబ సంబంధాలు కూడా దెబ్బ తిన్నాయి. కొంతమంది ఫిర్యాదీలు ఈ పరిస్థితులు మానసిక ఒత్తిడిని కలిగించి, దానివల్ల వైద్య చికిత్సలు కూడా అవసరమయ్యాయని చెప్పారు.

5. ఎంఎస్ఎస్ఎల్ ప్రతిస్పందన, దృక్పథం

1. ఎంఎస్ఎస్ఎల్ అభిప్రాయం ప్రకారం మౌలిక వ్యాపార నమూనా అనుకున్న విధంగా అమలు జరగలేదు. దానికి అనేక కారణాలు వున్నాయి. వాటిలో ------

అ) వాణిజ్యబ్యాంకు రుణాలను అనుబంధ సంస్థల వారు సరిగా నిర్వహించలేదు. లాభాలు, పెరుగుదలకు సంబంధించి వారు చేసిన

ఊహలు అవాస్తవాలు. ఎంఎస్ఎస్ఎల్, బ్యాంకులు అనుబంధ సంస్థలవారికి రుణాలకు సంబంధించి శిక్షణలు. సమావేశాలు నిర్వహించిన తరువాత కూడా ఊహలు అలా సాగాయి. పూర్తి వ్యాపార నమూనాను సంస్థ వారికి వివరించింది, కేంద్రాలను నెలకొల్పటానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అవసరాల గురించి అనుబంధ సంస్థల ఒప్పందంలోనే వివరంగా పొందుపరచటం జరిగింది.

ఆ) కొందరు అనుబంధ సంస్థలవారు బ్యాంకులు రుణదరఖాస్తులను మంజూరు చేయని రైతులకు కూడా తమ విచక్షణను వినియోగించి మూలకాలను సరఫరా చేశారు. బహుశా వారు తమ వినియోగదారుల సంఖ్యను విస్తరించుకోవటానికో లేదా కొన్ని సందర్భాలలో పథకానికి వెలుపల సమాంతర వ్యాపారాన్ని నడపటానికో అయివుండవచ్చు. ఇది అనుబంధ సంస్థల ఒప్పందానికి విరుద్ధమైన పని. అనుబంధ సంస్థలవారు చేసిన ఈ పనికి బ్యాంకుకానీ, ఎంఎస్ఎస్ఎల్ కానీ బాధ్యత వహించవు. ఈ కార్యకలాపాలనుంచి విరమించుకోమని సంస్థ అలాటి అనుబంధ సంస్థలవారికి ఉత్తరాలు కూడా రాసింది.

ఇ) కొన్ని సందర్భాలలో కొందరు అనుబంధ సంస్థలవారు రైతులు బ్యాంకులకు చెల్లించవలసిన రుణాలమొత్తాలను రైతుల నుండి వసూలు చేసి ఆ మొత్తాలను బ్యాంకులలో జమ చేయలేదు. ప్రస్తుత ఫిర్యాదీలు అలాటి అనుబంధ సంస్థలవారేనని ఎంఎస్ఎస్ఎల్ అనుమానిస్తోంది. బ్యాంకుల సహాయంతో ఎంఎస్ఎస్ఎల్ ఇలాటి సంస్థలపై కఠినంగా వ్యవహరించింది.

ఈ) కొన్ని పరిస్థితులలో పంటల కొనుగోలు ఏర్పాట్లు సకాలంలో జరగలేదు. ఆ సందర్భాలలో అనుబంధ సంస్థలవారితో కలిసి సంస్థ రైతుల ఉత్పత్తులను టోకు ధాన్య వ్యాపారులకు అమ్మే ఏర్పాట్లను చేసింది. ఒప్పందం ప్రకారం, రైతులు టోకు వ్యాపారి నుండి లభించిన లాభాల నుండి బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించాలి, కానీ వారు అలా చెల్లించలేదు. అనుబంధ సంస్థలవారే రైతులను ఎంపిక చేసినా చాలా సందర్భాలలో వారికి రైతులపై అదుపు లేదు. దాని ఫలితంగా బ్యాంకులు తాము ఇచ్చిన సొమ్మును తిరిగి పొందలేదు. కాలక్రమేణా బ్యాంకులకు ఈ పథకంలో పాలుపంచుకోవటం గిట్టుబాటు కాలేదు.

ఉ) అనుబంధ సంస్థలు బ్యాంకు రుణాలను సరిగా నిర్వహించలేకపోవటం వల్ల, దాని ఫలితంగా రుణాల తిరిగి వసూలు రేటు చాలా తక్కువగా వుండటం వల్ల 2005 జూలైలో ప్రయివేటు బ్యాంకులు ఎంఎస్ఎస్ఎల్ సేవా కేంద్రాల వ్యాపారంతో కలిసి పని చేయటం మానుకున్నాయి. మరొకవంక బ్యాంకు రుణాల సదుపాయం లేకుండా అనుబంధ సంస్థలు కార్యకలాపాలను కొనసాగించటానికి ఇష్టపడకపోవటంతో పని చేస్తున్న అనబంధ సంస్థల సేవా కేంద్రాల సంఖ్య తగ్గిపోయింది.

ఊ) రుణాల నిర్వహణ/వ్యాపార కార్యకలాపాలలో బలహీనత

-- కొన్ని అనుబంధ సంస్థలు అనుబంధ సంస్థల ఒప్పందానికి విరుద్ధంగా పని చేశాయి. దీనివల్ల ఈ పథకంలో వ్యాపారం తగ్గిపోయింది. వీరు బయటి సరఫరాదారులనుంచి మూలకాలను కొనుగోలు చేసి, ఒప్పందం ప్రకారం ఎంఎస్ఎస్ఎల్‌కు చెల్లించవలసిన రాయల్టీ ఫీజులు, ఇతర బకాయిలను చెల్లించటానికి నిరాకరించారు. అలాటి ఒక సందర్భంలో ఎంఎస్ఎస్ఎల్‌సంస్థ ఆ వివాదాన్ని పరిష్కరించుకోవటానికి ఐఎఫ్‌సి ప్రామాణిక అనుబంధ సంస్థల ఒప్పందంలో నిర్దేశించిన ప్రకారం పరిష్కార ప్రక్రియను అనుసరించింది. ఆ సందర్భంలో ముంబయి ఉన్నత న్యాయస్థానం నియమించిన పరిష్కర్త ఎంఎస్ఎస్ఎల్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చారు.

2. ఈ పరస్థితులను చక్కదిద్దటానికి ఎంఎస్ఎస్ఎల్ కింది చర్యలను చేపట్టింది ----

అ) ఉత్పత్తులను విడిగా చూపటానికి, వ్యాపారం తగ్గిపోకుండా చూడటానికి ఎంఎస్ఎస్ఎల్ తన స్వంత బ్రాండ్ విత్తనాలను, వ్యావసాయిక రసాయనాలను ప్రవేశపెట్టి, డీలర్ల సంఖ్యను పెంచి, నిర్దేశిత ప్రాంతాలలో నిర్దేశిత పంటల కొనుగోలు, సర్టిఫికేషన్‌ను ప్రారంభించింది. సంస్థ తన స్వంత బ్రాండ్ విత్తనాలు, వ్యావసాయిక రసాయనాల ర్రవేశం గురించి కొంతమంది అనుబంధ సంస్థలవారికి ఉత్తరాల ద్వారా తెలియపరచింది. ఈ అనుబంధ సంస్థలకు వ్యాపారపరమైన మద్దతును అందించటానికిగాను ప్రామాణిక వ్యాపార షరతులతో వ్యావసాయిక మూలకాలపై ప్రత్యేక రుణసౌకర్యాలను ప్రతిపాదించింది. ఈ ప్రత్యేక రుణసౌకర్యం రూ.3లక్షల వరకూ వుంటుంది. (ఈ మొత్తం అనుబంధ సంస్థల ఒప్పందపు ఫీజు). ఒప్పందపు షరతులను ఉల్లంఘించారని భావించిన అనుబంధ సంస్థల వారికి ఈ సౌకర్యాన్ని ప్రతిపాదించలేదు.

ఆ) సంస్థ అందించిన పరికరాల నాణ్యతలో, సేవలలో నిజంగా లోటుపాట్లు వున్న పరిస్థితులలో లోపాలు వున్న పరికరాలను తిరిగి తీసుకోవటంలోనూ, ఈ వివాదాన్ని/అకౌంట్లను పరిష్కరించటానికి అనుబంధ సంస్థలకు, ఫైనానిన్స కంపెనీలకు సంస్థ చెల్లింపులు చేసింది. కొన్ని సందర్భాలలో సంస్థ తనకు గణనీయమైన నష్టాలు వచ్చినప్పటికీ అనుబంధ సంస్థలు చెల్లించవలసిన రుణాలను తగ్గించటం లేదా పూర్తిగా రద్దు చేయటం కూడా చేసింది.

ఇ) అనుబంద సంస్థలు దాఖలు చేసిన ఫిర్యాదులకు తమ ప్రతిస్పందనను సంస్థ చక్కగా డాక్యుమెంటేషన్ చేసింది. నిరంతర ప్రక్రియగా సంస్థ తన అనుబంధ సంస్థలోతో సంప్రదిస్తూనే వుంది.

3. అనధికారిక క్రిమి సంహారకాల గురించి --

అ) తాము పర్యావరణానికి హాని కలిగించే క్రిమి సంహారకాలను అమ్మటంలేదని సంస్థ చెబుతోంది. ప్రాజెక్టు ప్రారంభంలో క్లాస్ 1ఎ క్రిమి సంహారకాల అమ్మకాన్ని విరమించటానికి 12 నెలలు, క్లాస్ 1బి క్రిమి సంహారకాల అమ్మకాన్ని విరమించటానికి 18 నెలలు వ్యవధిని ఇచ్చారు. అయితే ఎంఎస్ఎస్ఎల్‌సంస్థ ఐఎఫ్‌సి తనకు ఇచ్చిన గడువుకు చాలాముందుగానే 12 నెలల కాలంలోనే 1ఎ, 1బి క్లాస్ క్రిమి సంహారకాల అమ్మకాలను విరమించింది. ఈ విషయాన్ని ఐఎఫ్‌సి నిర్వహించిన స్వతంత్ర ఆడిట్‌లో కూడా ధ్రువపరచారు.

6. పరిస్థితులు, అంశాలపై సిఎఓ ఓంబడ్స్‌మన్ అంచనా

భారతదేశం అంతటా జీవనోపాధులు కోల్పోవటం, చాలా సందర్భాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవటం వంటి జాతీయ వ్యావసాయిక సంక్షోభం నేపథ్యంలో అనుబంధ సంస్థల నుండి ఈ ఫిర్యాదులు వచ్చాయి.దేశంలో హరిత విప్లవానికి 40ఏళ్ల క్రితం సారథ్యం వహించి, ఇప్పుడు జాతీయ రైతు కమిషన్‌కు అధ్యక్షులుగా వున్న శ్రీ ఎం.ఎస్.స్వామినాథన్ 2006 సెప్టెంబరులోఈ పరిస్థితులను ఇలా అభివర్ణించారు. "ఈ పరిస్థితులు చాలాకాలంగా వ్యవసాయరంగంలో వేళ్లూనుకుపోయిన సమస్యల దారుణఫలితం.... అవి వాతావరణానికి సంబంధించినవి. అవి ఆర్థిక సంబంధమైనవి. అవి సామాజికమైనవి" (న్యూయార్క్ టైమ్స్, సెప్టెంబర్ 19, 2006).

ఈ పరిస్థితుల వెనుక వున్న కారణాలు భారతదేశంలోనూ, అంతర్జాతీయంగానూ కూడా చాలా చర్చకు మూలమయ్యాయి. వాటిలో --

అ) చిన్న, సన్నకరి రైతుల రుణభారం, తిరిగి చెల్లించే సామర్థ్యానికి మించి రుణాలు పోగుపడటం.

ఆ) వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవటం.

ఇ) పొలాల ఉత్పత్తుల ధరలు పడిపోవటం.

ఈ) చిన్న రైతులకు రుణాలు అందుబాటులో లేకపోవటం.

ఉ) కరువు, తరుచుగా పంటలు విఫలం కావటం.

కొంతమంది భారత ప్రభుత్వం సబ్సిడీలను తొలగించి, వాణిజ్య పంటలను ప్రోత్సహించటం దీనికి కారణమని ఆరోపిస్తున్నారు. కొందరు బహుళజాతి రుణదాతల పెరుగుదలను కారణంగా చూపిస్తున్నారు. దీనివల్ల భారత రైతులు ప్రపంచవ్యాప్త పోటీకి, బయోటెక్నాలజీకి పరిచయమయ్యారు కానీ వారికి మెరుగైన ధరలు, బ్యాంకు రుణాలు, నీటిపారుదల, పంటల భీమా అందుబాటులోకి రాలేదని వారు అంటారు. మరికొందరు కొత్త వ్యావసాయిక మూలకాలను తయారు చేసేవారిని, డీలర్లను దీనికి కారణంగా చూపుతున్నారు. వారు ఆధునిక వ్యావసాయిక వ్యాపార మెళకువలు వీరికి తెలియవని, రుణాలు/లేదా క్రిమి సంహారకాలను వినియోగించటం తెలియదని అంటున్నారు.

జాతీయ వ్యవసాయ సంక్షోభానికి కారణాలు ఏవైనప్పటికీ ప్రస్తుతం వచ్చిన ఫిర్యాదులు చాలాతరువీచగా వ్యాపారపరమైన ప్రమాదాలనుండి తేరుకోలేని గ్రామీణపేదల జీవనోపాధులను పరిరక్షించటంలో ప్రయివేటురంగం బాధ్యతను గురించివీ ప్రశ్నలను కూడా ఏకకాలంలో లేవనెత్తాయి. తమ పెట్టుబడులు ప్రజలు పేదరికం నుండి తప్పించుకోవటానికి, ఉత్పాదక సామర్థ్యం కలిగిన ఉపాధులను సృష్టించటానికి, బహిరంగ, పోటీ మార్కెట్లను ప్రోత్సహించటానికి ఉద్దేశించిన ఐఎఫ్‌సి సందర్భంలో మారుతున్న మార్కెట్‌లు, పర్యావరణపరిస్థితులకు సంబంధించిన ప్రమాదాలను గుర్తించి, పర్యవేక్షిస్తూ, వాటిని తొలగించటానికిప్రత్యేక శ్రద్ధ వహించాలి.

ఈ అంచనా అంతటా సకారాత్మకమైన ఫలితాలు సాధించే పరిష్కారాలను అన్వేషించటానికి ఇరుపక్షాలూ ఆసక్తిని చూపించాయి. సిఎఓ/ఓంబడ్స్‌మన్‌తో సంభాషణలలో ఎంఎస్‌ఎస్‌ఎల్ తదుపరి విచారణలు వుండే అవకాశం దృష్ట్యా, భారతీయ రైతుల కష్టాలపట్ల భారతీయ పత్రికారంగం దృష్టి క్రమంగా పెరుగుతున్నందున తమ సంస్థ అనుబంధ సంస్థలతో వివాదాలను పరిష్కరించుకుని, మరింత ఉత్పాదక రంగాలవైపు దృష్టి కేంద్రీకరించదలచినట్లు చెప్పింది.

ఈ లక్ష్యాన్ని సాధించటానికి ఐఎఫ్‌సి తన క్లయింటుకు సహాయం చేస్తే విజయవంతమైన ఫలితం వచ్చే అవకాశాలు బలపడతాయి. అంతేకాక భారతదేశంలో సవాలుగా నిలిచిన వ్యవసాయరంగ సందర్భాలలో ఇతర వివాదాల పరిష్కార ప్రక్రియను ప్రోత్సహించినట్లవుతుంది.

7. పరిష్కారావకాశాలు

ముందుగానే చెప్పినట్లు సిఎఓ/ఓంబడ్స్‌మన్ ప్రక్రియ లక్ష్యం వివాదాలకు దిగిన పక్షాలు ఆ వివాదాల పరిష్కారానికి అవకాశాలను, వ్యూహాలను పరిశీలించటానికి సహాయం చేయటమే. అంచనా సంభాషణల సందర్భంలో ఫిర్యాదీలు, ఎంఎస్‌ఎస్‌ఎల్ ఫిర్యాదులను పరిష్కరించుకోవటానికి కింది ప్రత్యామ్నాయాలను సూచించారు.

1. పరిష్కారానికి ఫిర్యాదీల ఆలోచనలు

అ) ఫిర్యాదీలు, తమలాగే నష్టపోయినా ఫిర్యాదు చేయని మాజీ అనుబంధ సంస్థలవారు, ఎంఎస్‌ఎస్‌ఎల్, ఐఎఫ్‌సిల మధ్య ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఈ సమావేశాలకు తటస్థ వ్యక్తులు సహకరించాలి. అన్ని పక్షాలూ తమ దృక్పథాలను పరస్పరం తెలుపుకొని, పరిష్కారావకాశాలను చర్చించటం ఈ సమావేశం ఎజెండాగా వుండాలి.

ఆ) ఫిర్యాదీలకు, వారిలాగే నష్టాలు చవిచూసిన మాజీ అనుబంధ సంస్థలవారికి సైన్ అప్ ఫీజు రూ.3లక్షలు తిరిగి చెల్లించాలి.

ఇ) లోపాలు వున్న లేదా పని చేయని పరికరాల విషయంలో వాటి అద్దె లేదా కొనుగోలు కోసం అనుబంధ సంస్థలు చెల్లించిన సొమ్మును అనుబంధ సంస్థలకు వాపసు చేయాలి.

ఈ) మాజీ అనుబంధ సంస్థలు, రైతుల మధ్య విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పటానికిగాను ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, ఇతర సంబంధిత పత్రాలను మాజీ అనుబంధ సంస్థలకు తిరిగి ఇచ్చే విధంగా ఎంఎస్‌ఎస్‌ఎల్ రుణాలు ఇచ్చిన బ్యాంకులతో మాట్లాడాలి.

2. పరిష్కారానికి ఎంఎస్‌ఎస్‌ఎల్ ఆలోచనలు

అ) అనుబంధ సంస్థలతో వివాదాల పరిష్కారానికి సంస్థ ఇప్పటికే గణనీయమైన కృషి చేసినప్పటికీ, ఇంకా మిగిలి వున్న వివాదాల పరిష్కారానికి ఫిర్యాదీలతో సమావేశం కావటానికి సుముఖంగానే వుంది. ఫిర్యాదీల ప్రాంతాలలోనే వ్యక్తిగతంగా కానీ, బృందాలుగా కానీ వారిని కలవటానికి సంస్థ సుముఖంగా వుంది. ఆ సమావేశాలలో ఐఎఫ్‌సి ప్రతినిధి కూడా వుండాలి.

ఆ) సంస్థ ప్రస్తుతం చేస్తున్న పండ్ల ఎగుమతిని విస్తరించదలచింది. కనుక గతంలో ఒప్పందాలు ఉల్లంఘించని అనుబంధ సంస్థలతో, వారు ప్రస్తుతం సంస్థ పని చేస్తున్న ప్రాంతాలలో వారు వున్న పక్షంలో వారితో వ్యాపార సంబంధాలను తిరిగి ప్రారంభించటానికి కూడా సంస్థ సముఖంగా వుంది.

ఇ) లేదా, సంస్థకు, అనుబంధ సంస్థలకు మధ్య వున్న అభిప్రాయభేదాలను అనుబంధ సంస్థల నియామక ఒప్పందంలో పేర్కొన్న పరిష్కారాల యంత్రాంగం ద్వారా అనుగుణంగా పరిష్కరించుకోవచ్చు.

3. పరిష్కారానికి సిఏఓ/ఓంబడ్స్మన్ ఆలోచనలు, సూచనల సారాంశం

ఫిర్యాదీలు ఆరోపించిన నష్టాలు ఎలా వున్నా రెండు పక్షాలవారూ కింద పేర్కొన్న సమాన ప్రయోజనాలు కలిగివున్నారు.

-- పరస్పరం అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని గుర్తించటానికి కలిసి పని చేయాలనే ఆసక్తిని వ్యక్తీకరించటం.

-- ఇరుపక్షాలకూ ఒత్తిడిని కలిగించి, కాలవ్యయానికి కారణమయ్యే వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకుని మరించ ఉత్పాదక సామర్థ్యం కల రంగాలలో ముందడగు వేయటం.

-- సేంద్రియ వ్యవసాయం, రైతుల మద్దతుతో వ్యవసాయ నమూనాల వంటి సుస్థిరతకు దారి తీసే వ్యవసాయ విధానాలను అనుసరించాలనే ఆత్రుత. సిఏఓతో సంభాషణలలో ఇరుపక్షాలూ సుస్థిర వ్యవసాయ విధానాలు, రైతులకు, ఉత్పాదకులకు భారతీయ, అంతర్జాతీయ వినియోగదారులతో సంబంధాలు నెలకొల్పటం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయని నమ్ముతున్నామని చెప్పాయి. దీనివల్ల సింథెటిక్ రసాయనాల వాడకాన్ని తగ్గించవచ్చని కూడా వారు అన్నారు.

ఫిర్యాదీలతో అంగీకార ప్రక్రియకు ఆసక్తిని చూపినప్పటికీ ఎంఎస్ఎస్ఎల్ రహస్యంగా ఫిర్యాదు చేసినవారి వివరాలు తెలిపితేనే ఆ ప్రక్రియలో పాల్గొంటానని తెలిపింది. కొంతమంది మాజీ అనుబంధ సంస్థలవారితో తాము సానుకూలంగా సమస్యలను పరిష్కరించుకున్నామని, వారిలో చాలామంది ఇప్పటికీ తమతో కలిసి పని చేస్తున్నారని సంస్థ వాదించింది. అయితే ఇతర అనుబంధ సంస్థల విషయంలో కొంతమందితో తాము అంగీకారానికి రాలేకపోయామని, వారు సంస్థకు బకాయిలు పడ్డారని, ఒప్పందాన్ని ఉల్లంఘించారని సంస్థ తెలిపింది. సంస్థకు బకాయిలు పడ్డవారితో, బహిరంగంగా సంస్థ ప్రతిష్ఠకు భంగకరంగా వ్యవహరించినవారితో చర్చించబోమని సంస్థ ప్రతినిధులు చెప్పారు.

పరిష్కారానికి ప్రత్యామ్నాయాలు సూచించటంలో ఈ సంస్థ అనుబంధ సంస్థల ఒప్పందంలో వివాదాల పరిష్కారానికికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించింది. ఆ నిబంధన ఇలా వుంది---

“ ఈ ఒప్పందంలోని పక్షాల మధ్య ఏర్పడే అన్ని వివాదాలు, అభిప్రాయభేదాలు, ఘర్షణలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి. అలా కాని పక్షంలో ఇరుపక్షాలూ నియమించిన పరిష్కర్త ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి. ఈ పరిష్కారం 1966 ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ చట్టం ప్రకారం జరగాలి. ఈ పరిష్కార ప్రక్రియ ముంబయిలో జరగాలి”.

పరిష్కార ప్రక్రియ ముంబయిలో జరగాలనే షరతు ఆటంకంగా వుందని, తమ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ షరతు తమకు సాధ్యం కాదని ఫిర్యాదీలు అన్నారు. ముంబయికి ప్రయాణ, వసతి వ్యయాలు మాత్రమే కాక ఈ షరతు వల్ల తాము ఇతరత్రా ఆదాయాన్ని పొందే సమయం కూడా వ్యర్థమైపోతుంది కనుక ఈ షరతు ఆచరణసాధ్యం కాదని వారు వాదిస్తున్నారు. అంతేకాక వారు మాజీ అనుబంధ సంస్థకు సంబంధించిన ఒక కేసులో సంస్థ నియమించిన పరిష్కర్త నిష్పాక్షికంగా వ్యవహరించారని విశ్వసించటం లేదు. భారతదేశంలోని ఒక ఉన్నతన్యాయస్థానంలో ఆ పరిష్కర్త గతంలో నిర్వహించిన పదవి వల్ల వారికి ఈ విశ్వాసం కలగలేదు. ఆ న్యాయస్థానం చిన్నస్థాయి రైతులు, వ్యాపారుల ప్రయోజాల కన్నా పెద్ద వాణిజ్య సంస్థల ప్రయోజనాలనే పరిరక్షించిందని వారి నమ్మకం.

ఈ అంచనా పత్రంలో మొదటినుంచి చివర వరకూ పరిష్కారానికి పైన పేర్కొన్న ప్రయోజనాలు, అభిప్రాయాల దృష్ట్యా సిఏఓ/ఓంబడ్స్మన్ ఇరుపక్షాల పరిశీలనకు కింది సూచనలు చేస్తున్నారు.

అ) ఫిర్యాదీలు ఒప్పందాలను ఉల్లంఘించారని సంస్థ భావించినప్పటికీ పరిష్కారావకాశాల గురించి నిజాయితీగా ప్రయత్నించదలిస్తే ఇరుపక్షాలవారూ సమావేశాన్ని లేదా కొన్ని సమావేశాలను వరుసగా నిర్వహిస్తే పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారానికి రావచ్చు, చాలాకాలంగా వున్న వివాదాన్ని పరిష్కరించుకోవచ్చు. అయితే అలాటి ప్రయత్నం ఫలించాలంటే కొన్ని షరతులను పాటించాలి.

-- ఫిర్యాదీలకు హాని కలిగించే ప్రతీకార చర్యలకు పాల్పడనని ఎంఎస్ఎస్ఎల్ హామీ ఇవ్వాలి.

-- తమ వ్యక్తిగత పరిస్థితులకు దారితీసిన అంశాలను ఫిర్యాదీలు బహిరంగంగా, సూటిగా వ్యక్తం చేయాలి.

-- వివాదానికి దారితీసిన అంశాలను పరిష్కరించుకోవటానికి, సర్దుబాటు చేసుకోవటానికి, రాజీ పడటానికి ఇరుపక్షాలూ ఆసక్తి చూపాలి.

-- ఇరుపక్షాలూ అంగీకరించిన కాల వ్యవధి, సమావేశాలకు స్థలాలు వుండాలి.

-- సమావేశాల నిర్వహణకు ఇరుపక్షాలూ అంగీకరించిన లక్ష్యాలు, నియమాలు వుండాలి, దీనివల్ల ప్రయోజనం దిశగా తగిన ప్రక్రియ సాగటానికి వీలవుతుంది.

ఇరుపక్షాలూ చెప్పినట్లు ఈ సమావేశాలు నిష్పక్షపాతంగా వ్యవహరించే మధ్యవర్తి లేదా సహాయకుని ఆధ్వర్యంలో జరగాలి. ఆ వ్యక్తిని అన్ని పక్షాలూ ఎంపిక చేసి అంగీకరించాలి. ఈ సమావేశాలలో ఐఎఫ్‌సికి తగిన ప్రాతినిధ్యం వుండాలి.

ప్రయోజనానికి సంబంధించిన ఏకీకృత ప్రకటన లేకుండా, లేదా ఇరుపక్షాలూ తమ వాదనలనే పట్టుకుని దీర్ఘకాలిక ప్రయోజనాల దిశగా ముందడుగు వేయకపోతే ఇలాటి సమావేశాల వల్ల ప్రయోజనం వుండదు.

ఆ) మధ్యవర్తిత్వం వల్ల ఫిర్యాదులకు సంతృప్తికరమైన పరిష్కారం లభించదని ఇరుపక్షాలూ భావిస్తే పరస్పరం చర్చించి

రూపొందించుకున్న పరిష్కార విధానాన్ని అనుసరించవచ్చు. అయితే అది 1966 ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ చట్టానికి అనుగుణంగా వుండాలి. ఆ చట్టం ప్రకారం --

-- వివాదంలోని పక్షాలకు ఒక పరిష్కర్త లేదా పరిష్కర్తలను నియమించుకునే విధానంపై ఒక అంగీకారానికి వచ్చే స్వేచ్ఛ వుంది. పరిష్కర్తల సంఖ్యను నిర్ణయించుకునే స్వేచ్ఛ కూడా వారికి వుంది. అయితే ఆ సంఖ్య సమసంఖ్యలో వుండరాదు.

-- అలా ఒక విధానాన్ని నిర్ణయించుకోవటంలో వారు విఫలమైతే, ముగ్గురు పరిష్కర్తలతో సమస్యను పరిష్కరించుకోవచ్చు. ఆ ముగ్గురు పరిష్కర్తలలో ఇరుపక్షాలవారూ చెరి ఒకరిని నియమించాలి. వారిద్దరూ కలిసి మూడవవారిని నియమించుకుంటారు. అలా నియమితులైన మూడవ వ్యక్తి ప్రధాన పరిష్కర్తగా వ్యవహరిస్తారు.

-- ఇరుపక్షాలవారూ మరోలా భావిస్తే తప్ప పరిష్కర్త ఏ జాతీయుడైనా కావచ్చు.

--పరిష్కార ప్రదేశం గురించి అంగీకారానికి వచ్చే స్వేచ్ఛ ఇరుపక్షాలకూ వుంది.

ఈ నిబంధనలకు అదనంగా ఈ పరిష్కార ట్రిబ్యునల్ అనుసరించవలసిన విధానాన్ని గురించి ఒక అంగీకారానికి వచ్చే స్వేచ్ఛ కూడా ఇరుపక్షాలకూ వుంది. ఈ విధానంలో ఇరుపక్షాలనూ సమాన ప్రతిపత్తితో చూడాలి, తమ వాదాన్ని వినిపించటానికి ఇరుపక్షాలకూ పూర్తి అవకాశాన్ని ఇవ్వాలి.

ఇలా చట్టప్రకారం పరిష్కార ప్రక్రియను లేదా ఇరుపక్షాలూ అంగీకరించిన విధానంలో పరిష్కారానికి ప్రయత్నించే సందర్భాలలో ముగ్గురు పరిష్కర్తల విధానాన్ని గురించి వారు ఆలోచించాలి. వీరిలో ఇరుపక్షాలవారూ చెరి ఒకరిని నియమిస్తారు. ఇలా నియమితులైన ఇద్దరు పరిష్కర్తలూ మూడవ వ్యక్తిని నియమించుకుంటారు. ఇలాటి పానెల్ ద్వారా పరిష్కారాలు పొందటం సాధారణంగా వాణిజ్య, తదితర వివాదాలలో వినియోగిస్తారు. ఒక వ్యక్తి నిర్ణయం కన్నా ముగ్గురు వ్యక్తుల నిర్ణయానికే ఆ సందర్భాలలో ప్రాధాన్యం ఇస్తూ వుంటారు.

ఇలాటి విధానాన్ని అనుసరించాలని భావించిన పక్షంలో సరైన పరిష్కర్తల ఎంపిక, పరిష్కార ప్రక్రియ విధానాన్ని రూపొందించటంలో సిఎఓ/ఓంబడ్స్‌మన్ సహాయాన్ని కూడా కోరవచ్చు. లేదా ఈ ప్రక్రియకు తగిన సహాయకుని గుర్తించటానికి కూడా సహాయాన్ని కోరవచ్చు.

ఉ) ఇక మూడవ ప్రత్యామ్నాయం "మెడ్-ఆర్బ్" విధానం. దీనిలో మధ్యవర్తిత్వం, పరిష్కారం అనే రెండు అంశాలూ వుంటాయి. ఈ విధానం మధ్యవర్తిత్వానికి లేదా పరిష్కారానికి ఇరుపక్షాలూ కట్టుబడి వుంటామని రాతపూర్వకంగా ఒప్పుకోవటంతో మొదలవుతుంది. ఈ ప్రక్రియ ఇరుపక్షాలూ శిక్షణపొందిన మధ్యవర్తిని ఎంపిక చేసుకోవటంతో మొదలవుతుంది. మధ్యవర్తిత్వం ద్వారా ఒక ఒప్పందం విజయవంతంగా కుదిరితే ఇరుపక్షాలూ సంతకాలు చేయాలి. దానితో ఆ సమస్య సమసిపోతుంది. అయితే ఇరుపక్షాలూ ప్రతిష్టంభనకు దారితీస్తే ఆ వ&.క్తి తన పాత్రను పరిష్కర్తగా మార్చుకుని ఒక వ్యక్తిని లేదా పానెల్‌ను గుర్తించటంలో ఇరుపక్షాలకూ సహకరిస్తారు. మధ్యవర్తిత్వం ముగిసిపోయిన వెంటనే లేదా ఇరుపక్షాలకూ అంగీకారమైన మరో తేదీన ఆ పరిష్కర్తలు ఇరుపక్షాల సాక్ష్యాలనూ విని నిర్ణయాన్ని ప్రకటిస్తారు. దానికి ఇరుపక్షాలూ కట్టుబడి వుండాలి.

ఈ విధానంలోని ప్రాథమిక ప్రయోజనం ఇరుపక్షాల సమస్యకు పరిష్కారం ఖచ్చితంగా (ఒప్పందం ద్వారా కానీ లేదా నిర్ణయం ద్వారా కానీ) లభించటం. అదే సమయంలో మరింత సృజనాత్మకమైన, స్వచ్ఛంద పరిష్కారానికీ అవకాశ్ వుంటుంది.

ఈ విధానానికి సంబంధించి మెడ్-ఆర్బ్ ప్రక్రియ రూపకల్పనకు మధ్యవర్తుల ఎంపిక, వారు ఈ పనిని ముగించవలసిన కాల వ్యవధిని నిర్ణయించటంలో సిఎఓ/ఓంబడ్స్‌మన్ సహకారాన్ని కోరవచ్చు.

## ముగింపు, తదుపరి చర్యలు

ఈ ఫిర్యాదులో లేవనెత్తిన అంశాలు గణనీయమైనవా కాదా అనే తీర్పును సిఎఓ/ఓంబడ్స్‌మన్ అందించటం లేదు. ఈ ఫిర్యాదులను ఎలా పరిష్కరించుకోవాలో దానికి తగిన సమాచారాన్ని అందించటం మాత్రమే జరిగింది.

ఈ నివేదిక కేవలం ఇరుపక్షాల సమీక్షకు ఉద్దేశించినది మాత్రమే. వారు ఏ విధంగా ముందుకుసాగాలో దానికి మార్గాన్ని సూచించటం మాత్రమే దీని లక్ష్యం. ఇరుపక్షాలూ ఈ నివేదికలో సూచించిన మార్గాలలో ఏదో ఒకదానిని అమలు చేసేదాకా, లేదా మరో ప్రత్యామ్నాయ పరిష్కారం లభించేదాకా లేదా సిఎఓ/ఓంబడ్స్‌మన్ ద్వారా చర్చలను నిలిపివేయాలని నిర్ణయించేదాకా ఈ నివేదికను బహిర్గతం చేయటం జరగదు.

తన లక్ష్యానికి అనుగుణంగా సిఎఓ/ఓంబడ్స్‌మన్ సమస్యల పరిష్కారానికి ఖచ్చితమైన ఒక ప్రక్రియను అంగీకరించటంలో ఇరుపక్షాలతో కలిసి పని చేస్తారు. ప్రస్తుత ఫిర్యాదులకు సంబంధించి ఇరుపక్షాలూ నిష్పాక్షికమైన మూడవ పక్షం ద్వారా, స్వతంత్రంగా లేదా అనుబంధ సంస్థల ఒప్పందంలో పేర&టన్న విధంగా సమస్యలను పరిష్కరించుకోవటానికి సుముఖంగా వున్నారు. ఈ సుముఖతను అనుసరించి సిఎఓ/ఓంబడ్స్‌మన్ ఇరుపక్షాలూ చర్చల ద్వారా సమస్యకు పరిష్కారాన్ని కనుగొనటానికిగాను ఒక కార్యాచరణను నిర్ణయించుకోవటంలో సహకరంచటానికి ప్రయత్నించారు.

అయితే, ఇరుపక్షాలూ ఈ సమస్యలను సంయుక్తంగా పరిష్కరించుకోలేకపోయినా లేదా వారికి అది ఇష్టం లేకపోయినా, ఓంబడ్స్‌మన్ తన పాత్రను ముగించి దీనిని సిఎఓ కంప్లయన్స్‌కి అంచనా కోసం బదలాయి స్తారు. అలాటి అంచనా ద్వారా కంప్లయన్స్ ఆడిట్ అవసరమా కాదా అనేది నిర్ణయమవుతుంది. కంప్లయన్స్ ఆడిట్‌లో ఐఎఫ్‌సి, మిగాలపై దృష్టి కేంద్రీకృతమవుతుంది. ఆ సంస్థలు ప్రాజెక్టు పనితీరు, ప్రాజెక్టుకు సంబంధించి అవసరమైన విధానాలు, మార్గదర్శకాలకు అవి కట్టుబడి వున్నాయా, లేదా అనే అంశాలు

పరిశీలనకు వస్తాయి,

భాగస్వాములకు ఈ ప్రాథమిక నివేదికను పరిశీలించే అవకాశం అందిన తరువాత, వారు ముందుకు సాగటానికి దీనిలోని వివిధ ప్రత్యామ్నాయాలను పరిశీలించిన అనంతరం సిఎఓ/ఓమ్‌బడ్స్‌మన్ ఇరుపక్షాలతో వారి కోరుకన్న తదుపరి చర్యలు, పరిష్కారానికి వారి ఆలోచనలను వ్యక్తిగత చర్చలు జరిపి తెలుసుకుంటారు.

సిఎఓ/ఓమ్‌బడ్స్‌మన్‌కు ఇరుపక్షాలూ తమ ప్రతిస్పందనలను రాతపూర్వకంగా కూడా తెలియచేయవచ్చు, సిఎఓ/ఓమ్‌బడ్స్‌మన్ పని చేసే ప్రక్రియకు సంబంధించి అదనపు సమాచారాన్ని కూడా వారు కోరవచ్చు.